పోలింగ్ స్టేషన్ జాబితాపై సమావేశం

దోమకొండలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

బీబీపేట్,(దోమకోండ), డిసెంబర్ 12 : దోమకొండలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల వద్ద నోటీస్ బోర్డులపై ఈ నెల 7వ తేదీన నుంచి పోలింగ్ స్టేషన్ల జాబితా ఉంచామన్నారు. గ్రామ పంచాయతీ-2024 గ్రామాల వారీగా పోలింగ్ స్టేషన్లకు సంబంధించి జాబితాపై ఎలాంటి అభ్యంతరాలూ రాలేవని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి

మాచారెడ్డి, డిసెంబర్ 12 : మండలంలోని మర్రితండా, నెమిలిగుట్టతండా, సర్ధాపూర్‌తండా, వెనకతండా, బోడగుట్టతండా గ్రామాల్లో రాబోయే సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరిలాల్‌నాయక్ ఎంపీడీవో గోపీబాబుకు గురువారం వినతిపత్రం అందజేశారు. 2 నుంచి 3 కిలోమీటర్ల దూరంలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, తండా వాసులకు అంత దూరం నడిచి వెళ్లడం ఇబ్బందిగా ఉన్నదని, సమీప ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

రాజంపేట్, డిసెంబర్ 12 : బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించాలని ఆయుష్ ఆరోగ్య కేంద్రం యోగా టీచర్ శిరీష అన్నారు. రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో గ్రామ సంఘ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా సంఘం సభ్యులకు యోగా ప్రాధాన్యతను వివరిస్తూ యోగా నేర్పించారు. అనంతరం గ్రామ సంఘం ఆర్థిక లావాదేవాలపై చర్చించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు జంగిటి పుష్ప, చిన్న సంఘాల అధ్యక్షులు, సీసీ సాయిలు, వీవోఏ ఇందిర పాల్గొన్నారు.

రేపు జాతీయ మెగా లోక్ అదాలత్

కామారెడ్డి, డిసెంబర్ 12 : ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియో గం చేసుకోవాలని ఎస్పీ సింధూ శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా, ఆస్తి విభజన, కుటుంబపరమైన నిర్వాహణ, వైవాహిక జీవితానికి సంబంధించినవి, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, ఇతర రాజీ పడ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని పేర్కొన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని తెలిపారు. జుడిషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీసు అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది రాజీపడే కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని సూచించారు.

గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

పాల్గొన్న ఆయా శాఖల అధికారులు

కామారెడ్డి, డిసెంబర్ 12 : ఈ నెల 15, 16వ తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ అధికారులు, ఐడెంట్‌ఫికేషన్ అధికారులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జరగనున్న గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులను నిశితంగా పరిశీలన చేసి పరీక్ష హాలులోకి పంపించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు కేటాయించిన సిబ్బందిని వారి విధులను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. శిక్షణ సమయంలో తెలిపిన వివరాలను క్షుణ్ణంగా తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌సీవో డాక్టర్ విజయ్ కుమార్, అడిషనల్ ఆర్‌సీవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 25 మంది బాలికలకు సైకిళ్లను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోటరీ వరంగల్ సెంట్రల్ క్లబ్ రోటిరియన్ జూలూరి కృష్ణమూర్తి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

కార్యక్రమంలో డీఈవో రాజు, రోటీరియన్ కోర్ చంద్రమౌళి, ప్రకాశ్, క్లబ్ సెక్రెటరీ సత్యనారాయణ, కోశాధికారి సబ్బని కృష్ణ హరి, సీనియర్ రోటిరియన్ శ్రీశైలం, ప్రోగ్రాం చైర్మన్ సత్యం, ధనుంజయ, బాలకిషన్, నాగభూషణం, వెంకటరాజం, భాస్కర్, జైపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, శంకర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించాలి

కామారెడ్డి, డిసెంబర్ 12 : ఇంటర్మీడియెట్‌లో డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కళాశాలలో చదువుతూ మధ్యలో మానేసిన విద్యార్థులను మళ్లీ తరగతి గదిలో కూర్చోబెట్టాలన్నారు. కళాశాలల విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మానసికంగా బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి టెలీమానస్ నంబర్ 14416కు తెలియజేసి కౌన్సెలింగ్ ఇప్పించాలని సూచించారు. ఉదయం మెడిటేషన్, యోగా వంటి కార్యక్రమాలను కళాశాలల్లో నిర్వహించాలని చెప్పారు. వార్షిక పరీక్షల రుసుములను విద్యార్థులు చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాం, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, వివిధ కళాశాల ప్రిన్సిపాళ్లు, అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో దరఖాస్తుదారుల సమాచారాన్ని సేకరించి యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కామారెడ్డి మండలం గూడెం గ్రామాన్ని గురువారం సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేకు ఒకరోజు ముందు గ్రామంలో చాటింపు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగనాథ్‌రావు, ఎంపీడీవో నాగవర్ధన్, తహసీల్దార్ జనార్దన్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కామారెడ్డి, డిసెంబర్ 12 : తెలంగాణ విశ్వ విద్యాలయం పరిధిలో నిర్వహించిన అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీల్లో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు కావ్య 200 మీటర్లు, హరిత 800 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ స్థానం, అఖిత 1,500 మీటర్లలో ప్రథమ స్థానం, పురుషుల విభాగంలో భరత్ రాజ్ 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారు. వీరిని ప్రిన్స్‌పాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య, ఇన్‌చార్జి పిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎన్సీసీ ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్, రాజేందర్, శ్రీనివాస్, అనిల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్నసమ్మె

సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

కామారెడ్డి, డిసెంబర్ 12 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో పాల్గొన్నారు. చాయ్ గ్లాస్‌తో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ చేయాలని, లేదంటే ఉద్యమాన్ని మరితం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు వాసంతి, గౌరవ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు రాములు, సంతోష్‌రెడ్డి, శీను, శైలజ, రాణి, కాళిదాసు, వీణ, గంగ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కామారెడ్డి రూరల్, డిసెంబర్ 12 : కామారెడ్డి మండలం ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపై కళాబృందం సభ్యులు విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు ప్రవీణ, పీఎస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు ప్రభాకర్, శేషారావు, సాయిలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 12 : మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు దళిత నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి గురువారం భూమిపూజ చేశారు. గ్రామంలోని బస్టాండ్ పక్కన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, దళిత నాయకులు శివయ్య, భూమయ్య, సంగయ్య, సాయిలు, గ్రామపెద్దలు హన్మాండ్లు, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, సాయిలుయాదవ్, పండరి, రాజు, కామప్ప, బండి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 12 : మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో శ్రీవేంకటేశ్వర ఆలయం వద్ద గ్రామ పెద్దలు శ్రీరామరక్ష సర్వ జగద్రక్ష ప్రతులను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భక్తితోనే విముక్తి కలుగుతుందన్నారు. శ్రీరామరక్ష సర్వ జగద్రక్ష గోడప్రతులను గ్రామంలో ఇంటింటికీ అతికించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో సాయిలుయాదవ్, కామప్ప, బండిసాయిలు, పండరి తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ అయిపోయింది.. బస్సు ఆగింది

భిక్కనూరు, డిసెంబర్ 12 : బోధన్ నుంచి ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయల్దేరిన బోధన్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు గురువారం భిక్కనూరు టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా ఆగిపోయింది. దీంతో ప్రయాణికులు కంగారు పడ్డారు. ఏం జరిగిందని డ్రైవర్‌ను అడుగగా డీజిల్ అయిపోందని బదులిచ్చాడు. డీజిల్ చూసుకోకుండా బస్సు నడపడం ఏంటని అడుగగా తమపై దురుసుగా ప్రవర్తించాడని ప్రయాణికులు వాపోయారు. అనంతరం జీఎంఆర్ పెట్రోలింగ్ వాహనం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి డీజిల్ తీసుకువచ్చారు. దీంతో సుమారు గంట తర్వాత బస్సు బయల్దేరింది.

ఆత్మీయ సమ్మేళనం

భిక్కనూరు, డిసెంబర్ 12 : జిల్లా కేంద్రంలోని గంజు వర్ధక సంఘం జూనియర్ కళాశాలలో చదివిన 1998-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు భిక్కనూరు మండలం బీటీఎస్‌లోని ఇంద్ర ప్రస్తాలో గురువారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాబోధన అందాలి

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 12: పదో తరగతి విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్యాబోధన అందించాలని ఎంఈవో వెంకటేశం సూచించారు. గురువారం ఎల్లారెడ్డి కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. కేజీబీవీ టీచర్లు సమ్మెలో ఉండడంతో తరగతుల్లో విద్యాబోధన కొనసాగడంలేదన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇది చాలా ముఖ్యమైన సమయమని తెలిపారు. కేజీబీవీ టీచర్ల సమ్మెతో విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఎంఈవో వెంట భిక్కనూర్ పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు ఉన్నారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

విద్యార్థులకు బహుమతులను అందజేసిన అటవీశాఖ అధికారిణి హిమచందన

గాంధారి, డిసెంబర్ 12: వనదర్శిని కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ అధికారులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను గురువారం నిర్వహించారు. పోటీ ల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అటవీశాఖ అధికారిణి హిమచందన అందజేశారు. చిత్ర లేఖనంలో సృజన, నవా జ్, ఆయేషా, వ్యాసరచన పోటీల్లో సాయిరాజ్, శ్రావణి, అరవింద్ విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యాయులు మల్లేశ్, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, సాయిలు, చక్రధర్, చిరంజీవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I,SOMA GANGA REDDY (Old name) S/o Gangaram R/o H.No: 6-63,Vil, Palem ,Mdl.Morthad,Dist:Nizamabad, TG .Hence My Name Changed As SOMA GANGARAM (New Name)

NTZ-338263

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.

NT-338978-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

సెల్: 91827 77590

పాస్‌పోర్ట్ పోయినది

★నేను, చెడిపల్లి ప్రశాంత్, తండ్రిపేరు: భుచన్న చెడిపల్లి, ఇ.నెం. 1-29/D, గ్రా॥ నర్సపూర్, మం॥ కమ్మర్‌పల్లి, జిల్లా॥ నిజామాబాద్, తెలంగాణ రాష్ట్రం. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం: U0818940 నెం గల ఒరిజినల్ పాస్‌పోర్ట్‌ను తేది. 15-10-2024 నాడు నర్సపూర్ గ్రామం నుండి కమ్మర్‌పల్లికి బైక్ మీద పోయే క్రమంలో మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు ఈ నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 69032 21527.

NTZ-338248

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.

NT-327118

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

జిల్లా విద్యాశాఖాధికారి రాజు

ముస్తాపూర్‌లో పిల్లలకు పలకలు అందిస్తున్న డీఈవో రాజు

లింగంపేట్, డిసెంబర్ 12: చదువుకునే వయస్సులో పాఠశాలకు దూరంగా ఉండకుండా చదువుకు దగ్గర కావాలని, తప్పనిసరిగా బడీడు పిల్లలు చదువుకోవాలని డీఈవో రాజు సూచించారు. మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో వలస కూలీల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక పాఠశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బడీడు పిల్లలకు విద్యాబోధన అందించాలనే ఉద్దేశంతో పనిచేసే చోటనే ప్రత్యేక పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. వలస కూలీలు తమ పిల్లలను తప్పనిసరిగా నిత్యం పాఠశాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో షౌకత్‌అలీ, ఏఎంవో వేణుశర్మ, నల్లమడుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్‌రావ్, ముస్తాపూర్ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పట్ల వివక్ష చూపరాదు

దివ్యాంగ బాలల పట్ల వివక్ష చూపరాదని, వారిపట్ల ప్రేమతో ఉండాలని డీఈవో రాజు అన్నారు. తాడ్వాయి భవిత భవనంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి డీఈవో రాజు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే దివ్యాంగ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాలు, వారికి అవసరమైన పరికరాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తాడ్వాయి ఎంఈవో రామస్వామి, జిల్లా సెక్టోరియల్ అధికారి వేణుశర్మ, కో- ఆర్డినేటర్ కృష్ణశర్మ, తాడ్వాయి ఎంఎన్‌వో రమేశ్, స్పెషల్ ఎడ్యుకేటర్లు సురేశ్, అంబదాస్ పాల్గొన్నారు.

18న సామూహిక మండల మహాపడిపూజ

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 12: ఎల్లారెడ్డి పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఈ నెల 18న సామూహిక మహా మండలపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు. గురువారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు ఒంటరి కృష్ణారెడ్డి, కోశాధికారి మురళీకృష్ణ, గురుస్వామి ప్యాలాల రాములు ఉన్నారు.

చీనూర్‌లో గీతా జ్ఞాన యజ్ఞం

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 12: మండలంలోని చీనూర్ గ్రామ వేణుగోపాలస్వామి ఆలయంలో గీతా జయంతిని పురస్కరించుకొని గురువారం వేద పండితుడు గోపాలచారి గీతా జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. రెండు రోజుల పాటు గీతా పారాయణం చేసి, గ్రామస్తులకు వినిపించా రు. సంపూర్ణ ఆరోగ్యానికి దైవస్మరణ ఒక్కటే మార్గమన్నా రు. భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి

- బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి
- పలు మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

పిట్లంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

బిచ్కుంద/పెద్దకొడప్‌గల్/పిట్లం, డిసెంబర్ 12: ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని అధికారులకు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. గురువారం ఆమె బిచ్కుంద, పెద్దకొడప్‌గల్, పిట్లం, జుక్కల్ మండలాల్లో పర్యటించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జుక్కల్ మండలం మహమ్మదాబాద్ గ్రామంలో దరఖాస్తుదారుల ఇండ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి, లింగంపేట్‌లో..

ఎల్లారెడ్డి రూరల్/ లింగంపేట/గాంధారి, డిసెంబర్ 12: ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్, బ్రాహ్మణ్‌పల్లి గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగింది. బ్రాహ్మణ్‌పల్లిలో చేపట్టిన సర్వేను ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ అల్లం మహేందర్, ఎంపీడీవో ప్రకాశ్ పరిశీలించారు. సర్వే కోసం వచ్చిన అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సరైన సమాచారాన్ని ఇవ్వాలని డీఆర్డీవో సురేందర్ సూచించారు. లింగంపేట మండలంలోని శట్పల్లి, మెంగారం, బోనాల్, ఒంటరిపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించారు. గాంధారి మండలం తిమ్మాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సీనియర్ అసిస్టెంట్ భక్తీయారొద్దీన్ పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

లింగంపేట్ కస్తూర్బాలో విద్యార్థినులకు భోజనాన్ని వడ్డిస్తున్న డీఆర్డీవో

లింగంపేట్/బిచ్కుంద, డిసెంబర్ 12: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని డీఆర్డీవో సురేందర్ సూచించారు. గురువారం ఆయన లింగంపేట్ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడిన అనంతరం మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. నాణ్యమైన కూరగాయలతో వండి అందించాలన్నారు. బియ్యం, పప్పులను శుభ్రం చేయనిదే వంట చేయవద్దని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో నరేశ్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.

'అభ్యంతరాలు తెలుపాలి'

రామారెడ్డి డిసెంబర్12: సదాశివనగర్ మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సంతోష్ గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలుపాలని సూచించారు. ఈ నెల 17న తుది జాబితా ప్రకటిస్తారని తెలిపారు.

ధర్మాగ్రహ దీక్ష విజయవంతం చేయాలి

బిచ్కుంద, డిసెంబర్12: హైదరాబాద్‌లో ఈ నెల 17న నిర్వహించనున్న ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కోరారు. గురువారం ఆయన బిచ్కుంద ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో దీక్షకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, పీఆర్సీ పెండింగ్ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు వేద్ ప్రకాశ్, కార్యదర్శి రచ్చ శివకాంత్,రాజ్ కుమార్, సంగమేశ్వర్, టీచర్లు పాల్గొన్నారు.

ముగిసిన 'సీఎం కప్'

- తూతూ మంత్రంగా పోటీలు
- పర్యవేక్షించని అధికారులు

గోపాలోపేట ఆదర్శ పాఠశాల